# మొగ్గ

## క్విజ్...క్విజ్

- హిందుస్థాన్ టెలిప్రింటర్స్ లిమిటెడ్ ఎక్కడ ఉన్నది? -చెన్నై (తమిళనాడు)
- హరిత విప్లవ పితామహుడు అని ఎవరిని అంటారు? - ఎం.ఎస్.స్వామినాథన్
- మొట్టమొదటి వైర్‌లెస్ కనెక్టివిటీ కలిగిన నగరమేది? - మైసూర్ (కర్ణాటక)
- మనదేశంలోని చారిత్రాత్మక యుద్ధక్షేత్రమేది? - పానిపట్టు (హర్యానా)

## పద సంపద

obsolescent: నిరుపయోగమైన, కాలం చెల్లిన

pact: ఒప్పందం, ఒడంబడిక

సంగరము - ప్రతిజ్ఞ, యుద్ధము


హాయము - గుర్రము

నీతి కథ

# ఏనుగు - చీమ సంవాదం

అడవిలో ఒకరోజున చీమకి ఏనుగుకి మధ్యన నేను గొప్పంటే.. నేను గొప్ప అని వాగ్వివాదం వచ్చింది. అసలు నీతో నాకేంటి? పిపీలికంలా నువ్వున్నావు? కొండలా నేను ఉన్నాను, అంది ఏనుగు వెటకారంగా. అదే వద్దంటున్నది. ప్రకృతిలో అందరూ సమానమే! అన్ని జీవాలు ప్రాముఖ్యత కలిగినవే! నువ్వు అది తెలుసుకోవాలి ముందు. అంది చీమ. సరే మనిద్దరం ఏదైనా పోటీ పెట్టుకుందాం నువ్వు నన్ను ఓడించగలిగితే నా ఓటమిని ఒప్పుకుని జీవులన్నీ సమానమే అని ఈ అడవిలో చాటుతాను అంది ఏనుగు గీరగా. అలాగే అయితే ఉండు అని అక్కడే చెట్టుమీద ఉన్న ఉడతని పిలిచి ఏనుగు చుట్టు రాయితో గీత గీయమంది. చీమ ఏం చేయబోతోందో ఏనుగుకి అర్థం కాలేదు... కాని అంత చిన్నజీవి తనేం చేస్తుందిలే? అన్న ధీమాతో అలాగే ఉండిపోయింది. గజరాజా ఇప్పుడు విను ఇది సాయం సమయం. ఇంకాస్సేపట్లో చీకటిపడి చంద్రుడు ఉదయిస్తాడు. అప్పటివరకు ఆ వృత్తంలో ఉన్నావంటే నేనే కాదు మా చీమలమంతా నీకు దాసోహమంటాం అంది. ఓస్... అంతేనా! నేనింకేమో అనుకున్నా.. సరే అలాగే కానియ్యి అంది. అప్పుడు చీమ తన పరివారాన్నీ, మందిమార్బలాన్ని పిలిచి ఏనుగుమీద దాడిచేయమంది. ఎర్రచీమలు ఏనుగు మీద ఎక్కుతూ కుట్టసాగాయి.

గండుచీమలు చెవుల్లో... ముక్కుల్లో దూరి ఇబ్బంది పెట్టసాగాయి. ఏనుగు ఘీంకరిస్తూ విదిలించుకోసాగింది. అయినా ఒక్క చీమ కూడా కిందపడలేదు. కింద ఉన్న చీమల్ని తొక్కేద్దామనుకుంది. ఒక్కటుంటే ఒక్కటి కూడా చావలేదు. ఇహ తట్టుకోలేక రోదిస్తూ తన చుట్టూ గీసిన వృత్తాన్ని దాటి చెట్లని పర్వతాలని ఢీ కొట్టసాగింది. గాయాలతో దాని ఒళ్లు రక్తసిక్తమయింది. తప్పించుకునే దారిలేక.. తనని వదిలేయమని చీమల్ని ప్రాధేయపడసాగింది. చీమలు శాంతించాయి. నువ్వన్నది నిజమే! ప్రకృతిలో ఏ జీవి శక్తి ఆ జీవిదే! నేనే పొరపాటు పడి నోరుజారాను.. ఫలితం అనుభవించాను. నన్ను క్షమించు అంది. అంత పెద్ద మాటలు ఎందుకులే కాని.. ఈ సారి వర్షాకాలం మాలాంటి చిన్న జీవాలు నీళ్లలో కొట్టుకుపోకుండా, నీ తొండం మీద తీసుకెళ్లి చెట్టుకొమ్మల మీదకి చేర్చి.. మా



ప్రాణాలు కాపాడు. అది నువ్వు మాత్రమే చేయగలవు. అలా అవసరానికి మాకు సహాయం చేయి చాలు అంది చీమ. బ్రతుకుజీవుడా అనుకుంటూ కొండదారి పట్టింది ఏనుగు.

**నీతి: ప్రకృతిలో అన్ని జీవాలకి సమాన ప్రాధాన్యత ఉంటుంది.**

**అది తెలుసుకోకపోవడమే మూర్ఖత్వం.**

**- ప్రతాప వెంకట సుబ్బారాయుడు, సికింద్రాబాద్**